# వాపస్

మూలం :

**శ్రీ నాథసింగ్**

అనువాదం :

**శ్రీ జి. యస్. రావు**

జర్మనీ పోలెండు మీద యుద్ధం ప్రకటించింది. సరిగా అదే రోజున సేట్ కృష్ణగోపాల్ కరాచీలో ఉన్న తన భార్యకు ఉత్తరం వ్రాశాడు.

ప్రియ చంద్రా,

నేను వార్సాలో ఇంకో వారం ఉండాలనుకొంటున్నాను. యుద్ధ భయం లేని దేశానికి దుకాణం తరలించాలని ప్రయత్నిస్తున్నా. సరుకంతా ఇక్కడనే చిక్కుకొని పోయింది. ఈ రోజున యూరప్‌లో యుద్ధ భయం లేని దేశమే కనిపించడం లేదు. బహుశా నీకు రెండో ఉత్తరం వ్రాసేటప్పుడు ఇక్కడ ఫిరంగుల మోత ప్రతిధ్వనించవచ్చును. అసలు నీకు రెండో ఉత్తరం చేరకపోవచ్చు కూడా. ఈ మధ్యలోనే యుద్ధం ప్రారంభమైనప్పటికీ నన్ను గురించి నీవు యోచించవద్దు. నేను ఎక్కడ ఉన్నా సురక్షితంగానే వుంటాను.

మీ

కృష్ణగోపాల్

చంద్రకళ రోజూ ఉత్తరం చదువుకుంటూ పత్రికల ద్వారా యుద్ధ వార్తలు తెలుసుకోవడం, తన భర్త ఉత్తరం వ్రాసిన తరువాత ఎన్నాళ్లకు యుద్ధం ప్రారంభమయిందా అని ఆలోచిస్తూ, తన భర్త ఎక్కడకు వెళ్లివుంటాడో నని కలవరిస్తూ ఉండేది. యిరోపా మేపు తీసుకుని సురక్షిత స్థానాల లిస్టు తయారుచేస్తూ ఉండేది.

ఈ విధంగా ఒక నెల గడిచింది. సేట్ కృష్ణగోపాల్ జాడ తెలియలేదు. ప్రభుత్వం ద్వారాను, ప్రభుత్వేతరుల ద్వారాను గూడ ప్రయత్నం చేయబడింది. పోలెండులోని న్యూటరల్ దేశ రాయబారుల ద్వారా గూడ ఆరా తీశారు. కాని ఎక్కడా జాడ చిక్కలేదు. వార్సా నాశనం చేయబడిందనీ, పోలెండులో జర్మనీవాళ్లు పెద్ద ఎత్తున బాంబుల వర్షం కురిపించారని పత్రికలోని వార్తలు చదివి, సేట్ కృష్ణగోపాల్ గూడ యుద్ధంలో ఆహుతి అయివుంటాడని, అతని అపారమైన సంపద అంతా నాశనమై వుంటుందని ఆశలు వదులుకున్నారు వాని బంధువులు.

చంద్రకళ మాత్రం మేడమీద కిటికీ దగ్గర కూర్చొని ఆకాశ మార్గాన విమానం రాక కొరకు, బజారున పోస్ట్‌మేన్ గాని, టెలిగ్రాం జవానుగాని వస్తాడేమో నని ఎదురుచూస్తూ వుండేది.

## 2

చంద్రకళ ఎప్పుడూ దిగులుగా కూర్చొని పోలెండు వార్తలు అతి శ్రద్ధగా తెలుసుకుంటూ వుండేది.

ఒక రోజున అకస్మాత్తుగా నౌకరు టెలిగ్రాం తీసుకొచ్చి చేతి కిచ్చాడు — "ప్రియ చంద్రకళా! నేను క్షేమంగా ఉన్నాను. శీఘ్రంగా బయలుదేరి విమానంలో కరాచీ వస్తాను. ఏ టైముకి వచ్చేది మళ్లీ తెలియజేస్తాను. మిగతా సంగతులు కలుసుకున్న తరువాత."

ఈ టెలిగ్రాం చదువుకున్న చంద్రకళ సంతోషానికి హద్దే లేదు. మళ్లీ మరునాడే రెండవ టెలిగ్రాం వచ్చింది. అందులో ఏ విమానంలో ఎన్ని గంటలకు కరాచీ విమానాశ్రయానికి చేరేదీ వివరంగా వ్రాశాడు.

సేట్ కృష్ణగోపాల్‌వచ్చే వేళకు వారి బంధువులు, చంద్రకళ విమానాశ్రయానికి వెళ్లారు. వీరు వెళ్లిన పది నిముషాలకు విమానం దిగింది. అందులోనుండి యూరప్ యుద్ధ జ్వాలలనుండి తప్పించుకొని వచ్చిన సేట్ కృష్ణగోపాల్ బయటకు వచ్చాడు. స్నేహితులు, చుట్టాలు అంతా అతని చుట్టూ మూగారు. చంద్రకళ తన జీవితంలో ఏదో నూతనత్వాన్ని అనుభవిస్తోంది. పోయిన భర్త తిరిగి ప్రాప్తించినట్లు వుం దామెకు. ఆ సంతోషంతో సింధూ ఆచార వ్యవహారాలను గూడ ఖాతరు చేయకుండా ఆ గుంపులోనే భర్తకు దగ్గరగా వెళ్లి చేతులు పట్టుకొంది. సాముహిక ప్రదేశంలో భర్తకు స్వాగత మివ్వడం ఆమె కిదే ప్రథమం.

అక్కడ చేరిన వాళ్లంతా సేట్ కృష్ణగోపాల్ మీద ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మీరు ఎలా తప్పించుకోగలిగారు అని ఒకరు, జర్మనీ పోలెండును ఇంత త్వరగా ఎలా ఆక్రమించుకో గలిగిందని ఇంకొకరు, పోలెండు ప్రజల కష్టాలను గురించి చెప్పమని మరొకరు—ఎవరికి తోచిన ప్రశ్నలు వాళ్లు వేస్తున్నారు.

సేట్ కృష్ణగోపాల్ వా రందరితోను ఇలా అన్నారు: "స్నేహితులారా, నేనిప్పుడు అలసిపోయి వున్నాను. నన్ను హాయిగా ఇంటికి పోనిచ్చి విశ్రాంతి తీసుకోనివ్వండి. నేను రేపు ఉదయం ఎనిమిది గంటలకు మిమ్మల నందరిని ఆహ్వానించి యుద్ధ మారంభమైన తేదీ లగాయితు కరాచీ స్టేషనులో దిగేంతవరకు తెలిసిన సమాచార మంతా చెబుతాను.

అందు కంగీకరించి అంతా వెళ్లిపోయారు.

## 3

చంద్రకళ మాత్రం ఒప్పుకోలేదు. సాయంత్రము భోజనానంతరం పోలెండులోని తన కథంతా చెప్పకుండా తప్పించుకోలేకపోయాడు. సావధానంగా కూర్చొని అంతా వివరంగా చెప్పాడు—

"నేను వార్సాలోని ఒక పోలెండు కుటుంబంలో వుంటూ వుండేవాణ్ణి. ఆ కుటుంబంలో ఇద్దరు పిల్లలు, భార్యా భర్తలు మాత్రమే ఉన్నారు. పెద్ద పిల్లవాని వయస్సు ఎనిమిది సంవత్సరాలు. చిన్నవాని వయస్సు రెండున్నర సంవత్సరాలు. పోలెండు మీద జర్మనీ యుద్ధానికి దిగక పూర్వం—అనగా నాలుగు రోజుల క్రితం నేను, ఆ దంపతులు కూర్చొని వున్నాం. నౌకరు టీ తెచ్చి టేబుల్ మీద పెట్టాడు. స్కూలుకు వెళ్లిన పెద్ద పిల్లవాడు వస్తే అందరం కలిసి తాగుదామనే ఉద్దేశంతో మేము వానికొరకు ఎదురు చూస్తూవున్నాం. వాళ్లు ఆ పిల్లలను ఎంతో ప్రేమిస్తుండే వాళ్లు. పిల్లవాడు ఇంటికి రావడంతోనే తండ్రి చేతికి ఒక కార్డు ఇస్తూ "తండ్రీ, ఇది టీ త్రాగే సమయం కాదు. వెంటనే సాధ్యమైనంత త్వరగా ఈ కార్డు ప్రకారం పనికి పూనుకోండి" అన్నాడు.

ఆ కార్డులో ఈ విధంగా ఉంది! — "జర్మనీ విమాన దాడులు ప్రారంభిస్తుందని అనుమానంగా వుంది. స్కూలు పిల్లలంతా పల్లెటూళ్లకు పంపబడుతున్నారు. ఆఖరి రైలు స్టేషనులో నిలబడి వుంది. దయచేసి ఈ కార్డు చేరిన తక్షణమే మీ పిల్లవానిని అజ్ఞాత ప్రదేశానికి పంపుటకు ఆయత్తంకండి. దారిలో తినడానికి తిండి, కప్పుకోవడానికి రెండు దుప్పట్లు కూడ ఇచ్చి పంపండి.

మేమంతా గుండె నిబ్బరం చేసుకుని ఆ కార్డు చదివాం. ఆ పోలిష్ దంపతుల హృదయంలో పుత్ర వియోగ దుఃఖాగ్ని భగ్గున మండింది. కాని నేను అలా చూస్తూవుండగా నే ఆ తల్లి ముఖంలో చిరునవ్వు కనిపించింది. తండ్రి ఫక్కున నవ్వాడు. ఇద్దరూ నవ్వుతూ పిచ్చివాళ్లవలె "వాహ్వా వాహ్వా! భలే! మా అబ్బాయి అజ్ఞాత ప్రదేశాని వెళ్లుతున్నాడు. ఎంత జల్సా జీవితం! మంచి మంచి గ్రామాలు చూడవచ్చు" అన్నారు.

పిల్లవానిని పంపేందుకు అన్నీ క్షణంలో సిద్ధం చేశారు. పిల్లవానిని సాగనంపడానికి మే మంతా స్టేషనుకు వెళ్లాం. స్టేషన్ వద్దకు ఎంతోమంది

హింద్ సైకిల్. ఆర్డరుతో రు. 40/- లున్ను తరువాత 10 నెలల వరకు నెలకు రు. 11/- లున్ను చెల్లించి ఒక హింద్ సైకిల్ కొనుక్కోండి. సమీపమున గల రైల్వేస్టేషన్ పేరు తెలుపుతూ ఇంగ్లీషులో ఆర్డర్లు పంపండి.

BOMBAY MERCANTILE CO.,
'C' Bombay-23.

తల్లిదండ్రులు తమ బిడ్డలకు అంతిమ వీడ్కోలు ఇచ్చేందుకు వచ్చారు. కాని ఏ తల్లి ముఖంలో కూడ ఔదాసీన్యం కనిపించలేదు. ఎవ్వరూ కంట తడి పెట్టి ఎరుగరు. వాళ్లు తమ హృదయాల్లోని ఆవేదనను పిల్లలకు చూపకుండా వుండాలనే ప్రయత్నంలో ఉన్నారు. వాళ్ల ఈ ప్రయత్నం పిల్లలు దిగులు, విచారం లేకుండా సంతోషంగా జీవించేందుకే.

రైలు కదిలింది. ఎనిమిది పదమూడు సంవత్సరాల మధ్య వయసు కలిగిన వాళ్లంతా వున్నా రా బండిలో. రైలులో పోతున్న ఆ పిల్లలంతా తమ చేతి రుమాళ్లను వూపుతూ వుంటే స్టేషనులో ఉన్న వారి తల్లిదండ్రులు, సోదరులు, స్నేహితు లంతా గూడ చిన్న చిన్న రుమాళ్లు వూపుతూ సంతోషంతో సాగనంపారు. ఆ స్టేషన్ దగ్గర ఉన్నవాళ్ల హృదయాలు రైలు ఆకారంలో అజ్ఞాత ప్రదేశానికి వేగంగా పోతున్న ట్లనిపించింది నాకు. ఆ దృశ్యం ఎలా చూడగలిగానా అన్నదే నాకు సందేహంగా వుంది.

పిల్లవానిని పంపి ఇంటికి వచ్చిన తరువాత ఆ దంపతులు అతి ఘోరంగా దుఃఖించారు. వారా బాలుని ప్రాణాలతో సమానంగా పెంచుకున్నారు. వాడు లేని వాళ్ల జీవితం శూన్యమై పోయింది. వాళ్లు ఏడ్చే పద్ధతి గూడ వింతగా ఉంది. తల్లిదండ్రులు ఏడుస్తున్నారని చిన్న పిల్లవాడు అనుకోకుండా ఉండేందుకు పిల్లవాణ్ణి ముద్దెట్టుకుంటూ తమాషాకి ఏడుస్తున్నట్లు నటించారు. ఒక ప్రక్క వాళ్లు తమ హృదయాలను తేలికపరుచుకుంటూనే మరో ప్రక్క పిల్లవానిని సంతోషపెట్టుతున్నారు.

ఈ దుఃఖ భారాన్నుండి వాళ్ల మనస్సులు ఇంకా శాంతి పొందలేదు. ఇంతలోనే మరో సమస్య ఎదురైంది. భర్తకు ఒక ఉత్తరం వచ్చింది. అందులో ఈ విధంగా ఉంది — మన దేశ రక్షణ కొరకు ప్రతి పోలెండు యువకుడు యుద్ధాని కాయత్తమై వీర మరణానికి సిద్ధంగా ఉండాలి. ఈ ఉత్తరం అందిన వెంటనే మీరు ఫలానా ప్రదేశంలో హాజరు కావాలి. అక్కడ మీకు మీ కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలో చెప్పబడుతుంది.

ఇంతకు ముందే కన్న కుమారుని పంపిన స్త్రీకి ఇప్పుడు మళ్లీ భర్తను పంపించవలసిన విషమ స్థితి ఏర్పడింది. ఆమె వెంటనే కన్నీరు తుడుచుకొని నవ్వుముఖం పెట్టింది. ఆమె తన చేతులతో భర్త బూట్లు పాలిష్ చేసింది. మంచి దుస్తులు తీసి ఇచ్చింది. మెడలో టై కట్టి జేబులో స్మృతి చిహ్నం పెట్టింది. నేను మహాభారతంలో ఉత్తర అభిమన్యుని యుద్ధక్షేత్రానికి పంపిన ఘట్టం చదివాను. అదే విధమైన ఘట్టాన్ని ఆ రోజున నా కళ్లారా చూచాను.

ఆమె తన భర్తను పంపుతూవున్న ఆ క్షణంలో వార్సాలో వేలకొలది స్త్రీలు ఉత్తరాదేవి వలె తమ భర్తలను పంపించే ప్రయత్నంలో నిమగ్నులై వున్నారు.

# 4

పై విషయం జరిగిన వారం రోజులకు సుందరమైన వార్సా నగరం స్మశాన వాటికయ్యింది. నగరమంతా ధ్వంసమై పోయింది. కరెంటు స్తంభాలు కూలిపోయాయి. యంత్రాగారాలన్నీ దగ్ధమై పోయాయి. పెద్ద పెద్ద భవనాలన్నీ పడిపోయి రాతి కుప్పలవలె వున్నాయి. రోడ్లు, బజార్లు గల్లీలు, గొందులు అన్నీ శవాలతో నిండివున్నాయి, అట్టి భీభత్సకరమైన దృశ్యం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. నేను వార్సాలో చూచిన ఆ దృశ్యం ఎలా వుంటుందో చెప్పినా నీవు వూహించుకో లేవు.

నేను నా వ్యాపారాన్ని నిర్వహించలేక పోయాను. యుద్ధం ప్రారంభమయినా జయాపజయాలు ఎన్నో సంవత్సరాలకు గాని తెలియ వనుకున్నాను. కాని ఇంత తొందరలో ఇంత వినాశనం జరుగుతుందని నే నెప్పుడూ వూహించలేదు. అందుచేతనే నేను వార్సానుండి బయటకు రావడానికి అనేక కష్టాల నెదుర్కోవలసి వచ్చింది. ఎంతో కష్టపడి అమెరికా రాయబారి సహాయంతో ఒక అమెరికావాని కారులో రుమేనియాకు బయులుదేరాను. మార్గంలో మా కారును కొంత దూరం రైలుతో పాటు వేగంగా నడిపాడు డ్రైవరు. ఆ రైలులో పోలెండు అధికారులు, ధనికులు రుమేనియాకు వెళ్లుతున్నారు. పోతున్న రైలుమీద జర్మనీ విమానాలు బాంబుల వర్షం కురిపిస్తున్నాయి. భయంతో యాత్రికులు కిటికీలనుండి బయటకు దూకి ప్రాణాలు కోల్పోతున్నారు. మా కారుకు అమెరికా జండా ఉన్నందువలన మేము ఏ అపాయం లేకుండా ముందుకు సాగిపోతున్నాం. కాని డ్రైవరు ప్రతి అయిదు పది గజాలకు దిగి శవాలను ప్రక్కకు లాగి కారు పోనివ్వవలసి వస్తున్నది.

ఈ హృదయవిదారకమైన గాథ చెప్పకపోవడమే మంచిది.

"అయితే నీవు అతిథిగా వున్న కుటుంబంలోని స్త్రీ సంగతి ఏమయింది?" మధ్యలో ప్రశ్నించింది చంద్రకళ.

ఆ విషయం గూడ చెబుతాను. దారి పొడువునా నేను ఆమెను గురించి ఆలోచిస్తూనే వున్నా. నే నామె ఇంటిలో ఎంతో సంతోషంగా జీవితం గడిపాను. ఆమెకు మిగిలివున్న చంటిబిడ్డే ఇప్పు డామెకు ఆధారం. ఆమెకు కష్టంగూడ ఆ బిడ్డను గురించే. ఆమె ఆ బిడ్డను ఎత్తుకొని వార్సాలోని ఆ శవాల మధ్య తిరుగుతూ ఉంటుందో లేక ఆమె గూడ ఆ శవాల మధ్యలో కన్ను మూసి వుంటుందో నని వూహాగానం చేసుకున్న సమయంలోనే అసహ్యకరమైన స్థితిలో ఆమె మాకు ప్రత్యక్షమైంది. ఆమె గాథ గూడ గుండె రాయి చేసుకొని విను.

మరునాడు ఉదయం అయిదు గంటలయి వుంటుంది. తూర్పు ఆకాశం ఎర్రబడింది గాని ఇంకా చీకటిగానే వుంది. మా కారు మెల్లగా పోతూనే వుంది. మా సమీపంలో ఉన్న ఒక నదిలో దబదబమనే శబ్దం వినిపించింది. ఆ శబ్దానికి సాటిగా తుపాకి గుండ్లు పడుతున్న శబ్దం గూడ వినిపిస్తోంది. మేము ముందుకుపోయే కొద్దీ శబ్దం ఇంకా ఎక్కువవుతోంది. రష్యా సైనికులు పోలిష్ స్త్రీ, పురుషులను వెంటాడుతున్నారని డ్రైవర్ చెప్పగా తెలుసుకున్నాను. పోలెండ్ ప్రజలు నది దాటడానికి నీటిలో దిగి పోతున్నారు. ఆ నీటిలోను, పైన గూడ తుపాకి గుండ్ల వర్షం కురుస్తోంది. హఠాత్తుగా ఒక స్త్రీ కరుణస్వరం మా దృష్టి నాకర్షించింది. డ్రైవర్ కారు ఆపాడు. ఆమె దగ్గరకు రావడంతోనే నాకు అతిథి సత్కారములు చేసిన స్త్రీయే నని తెలుసుకున్నాను. చలి గాలి తీవ్రంగా ఉంది. నేను దట్టమైన దుస్తులు ఒక దానిమీద ఒకటి వేసుకున్నప్పటికీ ఇంకా చలి బాధ భరించలేకుండా వున్నాను. కాని ఆమె ఆ చలిలో 2½ సంవత్సరాల బిడ్డను వక్షస్థలానికి అదుముకొని నడుములకు పైగా నీటిలో తడిసి ఈదుకొని వచ్చింది.

నేను కంపిత స్వరంతో "అన్నపూర్ణా! నీ కీ అవస్థ!" అన్నాను. నా కామె అన్న పానీయాలు చూసింది కాబట్టి నేను ఆమెను "అన్నపూర్ణ" అని భారతీయ పేరుతోనే పిలుస్తూ వుండేవాణ్ణి. ఆమె నన్ను గుర్తించి "మిస్టర్ సేఠ్, ఇవే మా ఆఖరి చూపులు. ఈ పసిబిడ్డను నీవు తీసుకొని

(మిగత 57 వ పేజీలో)

## పోస్టు అందుకోడానికి

రామం రోడ్డంట నెమ్మదిగా నడుస్తూ పోతున్నాడు. ప్రక్క నుండి మోటారు సైకిలు అతి వేగంగా పోతూ వుండటం గమనించి యిలా అన్నాడు:

"ఒరే గోపీ ఆగరా. నీతో ఒక విషయం మాట్లాడాలి."

"ఆగడానికి వీల్లేదు. తొందరగా పోయి పోస్టు అందుకోవాలి" అన్నాడు గోపీ మోటారు సైకిల్లో పోతూనే.

హఠాత్తుగా గోపీ సైకిలు ఒక స్తంభానికి ఢీకొని విరిగి ముక్కలైంది. దెబ్బలు బాగా తగిలి స్తంభం దగ్గిర కూర్చున్నాడు.

రామూ వచ్చి గోపీతో యిలా అన్నాడు:

"ఎలెక్ట్రిక్ పోస్టు అందుకున్నావే?"



అడయార్ ఆర్ట్సు అకాడమీ మూడవ వార్షికోత్సవ సందర్భంలో గానం ప్రదర్శించిన సంగీత కళాభూషణి శ్రీమతి యస్. లలిత

## శారదావారి "జయభేరి"

శారదా ఫిలింస్ వారు తెలుగు, తమిళ భాషలలో నిర్మిస్తున్న ''జయభేరి'' చిత్రం తాలూకు తొమ్మిది భాగాలు పూర్తయినట్లు తెలుస్తోంది. ఎ. నాగేశ్వరరావు, అంజలీదేవి, రాజసులోచన, శాంతకుమారి, వాగ్గయ్య, రేలంగి, రమణారెడ్డి, గుమ్మడి మున్నగు వారు తెలుగు చిత్రంలోను, ఎ. నాగేశ్వరరావు, అంజలీదేవి, రాజసులోచన, శాంతకుమారి, వాగయ్య, తంగవేలు, సారంగపాణి, సహస్రనామం, ముత్తులక్ష్మి తమిళ చిత్రంలోను నటిస్తున్నారు. శ్రీ పి. పుల్లయ్య దర్శకత్వం, శ్రీ పెండ్యాల సంగీతం నిర్వహిస్తున్నారు.

## "సామ్రాట్ విక్రమార్క" విడుదల

ప్రభాత్ స్టూడియోస్ వారి ''సామ్రాట్ విక్రమార్క'' (అను భట్టి విక్రమార్కుని కథ) 8 వ తేదీని విడుదలైంది. డాక్టర్ గోవిందరాజుల, శివరావు, రంగరాజు, కమలాకోట్నీస్, సూర్యకాంతం మున్నగు వారు నటించిన ఈ చిత్రానికి మాటలు పాటలు శ్రీ తాపీ ధర్మారావు నాయుడు వ్రాశారు.

## "శ్రీ కృష్ణగారడి" విడుదల

నందీ పిక్చర్స్ వారి ''శ్రీ కృష్ణ గారడి'' తెలుగు చిత్రం 22 వ తేదీని విడుదల కాబోతోంది. శ్రీ వై. వి. రావు దర్శకత్వం, శ్రీ పెండ్యాల సంగీతం నిర్వహించిన ఈ చిత్రంలో జగ్గయ్య, అమరనాద్, సూర్యకళ, శివరావు, ఎ. వి. సుబ్బారావు మున్నగు వారు పాల్గొన్నారు.

## ఓ. పి. నయ్యర్ ఉత్తరాది పర్యటన

సంగీత దర్శకుడు ఓ. పి. నయ్యర్ 15 రోజుల పాటు విశ్రాంతి తీసుకునే సందర్భంలో ఢిల్లీ, ఆ ప్రాంతాల పల్లెలు తిరిగి వస్తారట — అక్కడ జానపద సంగీతం కూడా కొంత పట్టుకుందామని ఆయన ఉద్దేశం.

## బి. సి. ఫిలింస్ "మాకాలాల్"

బి. సి. ఫిలింస్ వారు ''మాకాలాల్'' అనే చిత్రం నిర్మిస్తున్నారు. కామినీకౌశల్, రాజేంద్ర కుమార్, శశికళ, డెయిసీ ఇరానీ, నజీర్ హుసేన్, రాధాకిషన్‌లు నటించే ఈ చిత్రానికి కేదార్‌కపూర్ దర్శకత్వం, మదన్‌మోహన్ సంగీతం నిర్వహిస్తున్నారు.

# వెతకబోయిన తీగె

[7 వ పేజీ తరువాయి]

ముఖంలోకి చూచి హడలిపోయింది. ఈ దృశ్యాన్ని చూచి ఆనందరావు కోపంతో లేవబోయాడు. శారద కాళ్ళు గజగజ వణికిపోతున్నాయి. నీలకంఠం పిచ్చెత్తిన వాడిలా పకపకా నవ్వి ''ప్రఖ్యాత డిటెక్టివ్ ఆనందరావుగారే మోసపోయారు'' అన్నాడు.

ఆనందరావు దిగ్భ్రాంతి చెందాడు. ''చూచారా? ఆనందరావుగారు మా నరిసిగాడి తడాఖా డిటెక్టివ్ ఆనందరావు గార్నే బోల్తా కొట్టించాడు'' అంటూ శారదను ముందుకు లాగబోయాడు. శారద పట్టు తప్పించుకొని పారిపోబోయింది. మళ్ళీ నీలకంఠం గట్టిగా పట్టుకున్నాడు.

''నీ ధోరణి నా కేం బాగుండలే'' దన్నాడు ఆనందరావు కోపంతో.

''అవునండి ఆనందరావుగారు. ఈ చెవి క్రింద పుట్టు మచ్చే డ్రామా యాక్టరు నరిసిగాడని తెలుపుతోంది. చెప్పరా! సరిగా సమాధానం చెప్పు ఆనందరావుగారికి'' అని నాలుగు దెబ్బలు గబగబా వీపుమీద అంటించాడు.

''అమ్మో బాబో చచ్చిపోయాను నిజం చెబుతా'' నని భయపడుతూ శారద వేషంలో వున్న నరిసిగాడు అసలు విషయా లన్నీ సవిస్తారంగా చెప్పేశాడు.

''సరే పదరా నరిసిగా! ఆనందరావుగారూ! నేను వచ్చిన పని అయిపోయింది. ధన్యవాదాలు'' అంటూ నరిసిగాణ్ణి తీసుకొని పోలీసు స్టేషను వైపునకు నడిచాడు నీలకంఠం. ఆనందరావుకు నోటిమాట లేదు. అలాగే ఆశ్చర్యంతో ఆలోచిస్తూ కుర్చీలో కూలబడిపోయాడు.

పరదా చాటునుండి అన్ని సంగతులు వింటున్న ఆనందరావు భార్య లలితమ్మ భర్త ఎదుటకు వచ్చి—

''హరి వెధవ. ఎంత పని చేశాడండి. నేనూ మోసపోయాను. సిగ్గులేక వాడితో రోజూ ఒళ్ళూ కాళ్ళూ పట్టించుకునే దాన్ని'' అంది.

ఆనందరావు భార్య ముహంకేసి ఒకసారి చూచి హాలంతా ప్రతిధ్వనించేలాగున పకపకా నవ్వేశాడు.

## వాపస్ (9 వ పేజీ తరువాయి)

వెళ్ళగలవా? వీడిని ఎక్కడికి పంపడానికి నా మనస్సు ఒప్పడం లేదు. ఈ భయంకరమైన తుఫానుల మృత్యు దేవత బారినుండి తప్పించుకొని బ్రతక గలడా అన్నదే నా సందేహం'' అని ఇక చెప్పలేక పోయింది. నేను నా ఓవర్‌కోటు తీసి ఆమె కిస్తూ ''నీ తడి గుడ్డలు తీసివేసి దీనిని కప్పుకో'' అన్నాను.

ఆమె అలాగే నిలబడిపోయి వణుకుతున్న స్వరంతో ''మిస్టర్ సేత్, నా చేతి వ్రేళ్లకు కోటు గుండీలు తీసే శక్తి గూడ లేదు'' అంది.

నే నామె కోటు గుండీలు తీసి ఆమె బట్ట లన్నీ తీసివేశాను. నే నామె తడసిన బట్టలను తీసివేస్తూ ''అన్నపూర్ణా, సిగ్గుపడవలసిన పనేమీ లేదు. ఇంకా చీకటిగానే వుంది'' అన్నాను.

''సిగ్గు! జర్మనీ పోలెండు సిగ్గును ఎప్పుడో అపహరించింది. పోలిష్ రక్తంతో ఏమాత్రం వేడి మిగిలివున్నా పోలెండ్ దీనికి ప్రతీకారం తప్పకుండా జరిపి తీరుతుంది. కాని అబ్బ! అంటూ ఆమె పిల్లవానిని రెండో చంకకు తీసుకుంది.

ఇప్పుడు తెల్లవారింది. మా వెనుకగా మంచు నది ప్రవహిస్తోంది. సూర్యుని కిరణాలు ఆమె నగ్న శరీరపు నీడను ఇంకా విశాలం చేసి నదిలోకి నెట్టాయి. ఆ నగ్న స్త్రీ అలాగే రాతి విగ్రహం వలె నిలబడి ఉంది. అప్పు డామె చేతుల్లో ఓవర్ కోటు ధరించే శక్తి గూడ లేదు. నే నామెకు ఓవర్ కోటు తొడిగి పసిబిడ్డను వేడి గుడ్డల్లో చుట్టాను. నే నామెను కారు ఎక్కించుదామని విశ్వ ప్రయత్నం చేశాను. ఆమె అంగీకరించలేదు.

''మిస్టర్ సేత్, మీరు వెళ్లండి. నా కష్టాలను పోలెండ్ ప్రజల కష్టాలకు దూరంగా వేరు చేయలేను. నేను పోలెండ్ గడ్డమీద జన్మించాను. ఈ విపత్తు సమయంలో పోలెండ్‌ను విడిచిపెట్టను. ఈ లక్షలాది పోలెండ్ ప్రజలు అనుభవించే కష్టసుఖాలనే నేను గూడ అనుభవిస్తాను. ఈ బిడ్డను మాత్రం మీరు తీసుకు వెళ్లండి'' అంటూ బిడ్డను మా కిచ్చింది. మేము ఆమెకు కొన్ని అమెరికన్ నాణాలు మరి కొన్ని పోలిష్ నాణాలు ఇచ్చాము. తినడానికి ఆహార పదార్థాలు, కప్పుకోవడానికి గుడ్డలు ఇచ్చి మేము బయలుదేరాం.

చంద్రకళ నిశ్శబ్దంగా కూర్చుని వింటూవుంది. అంతా చెప్పిన తరువాత సేత్ కృష్ణగోపాల్ ''మానవునికి పిచ్చి పడితే సోదర మానవులను నరకడానికి, చంపడానికి తయారవుతాడు. దేశానికి పిచ్చిపడితే మరో దేశంమీదకు ఇదే విధంగా దూకుతుంది. దానినే మనం యుద్ధం, పోరాటం అంటాము. ఇది నిజంగా ఆయా దేశాల వెర్రితనం'' అన్నాడు.

భర్త చెబుతున్న మాటలు సరిగా వినకుండానే ''ఆ పసిబిడ్డ ఎక్కడున్నాడని'' అడిగిం దామె.

నేను పసిబిడ్డ మంచి చెడ్డలు చూడలేనని నీకు మాత్రం తెలియదూ! అందుకనే ఒక దాసీ మనిషికి అప్పగించి వచ్చాను. ఆమె ఇవ్వాళో రేపో ఆ బిడ్డను తీసుకొని మరో విమానంలో వస్తుంది.